# ఇండియన్ జాగ్రఫీ

★ **దేశంలో అత్యంత పొడవైన బహుళార్థ సాధక పథకం హీరాకుడ్. ఇది ఒడిశా రాష్ట్రంలోని సంబల్‌పూర్ వద్ద ఉంది. దీన్ని మహానదిపై నిర్మించారు.**

★ **'కుంకుమ పువ్వు' ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం జమ్మూ కశ్మీర్**

**1.** దేశంలో అత్యధిక ప్రాంతాలకు ఏ పద్ధతిలో నీటిపారుదల సౌకర్యం కల్పిస్తున్నారు?

1) బావులు, గొట్టపు బావులు 2) చెరువులు 3) కాలువలు 4) ఏదీకాదు

**2.** దేశంలో అత్యధిక నీటిపారుదల భూమి ఉన్న రాష్ట్రమేది?

1) ఆంధ్రప్రదేశ్ 2) పంజాబ్ 3) ఉత్తర్ ప్రదేశ్ 4) హరియాణా

**3.** చెరువుల ద్వారా ఏ రాష్ట్రంలో అత్యధికంగా భూమి సాగవుతోంది?

1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు 3) తెలంగాణ 4) మధ్యప్రదేశ్

**4.** దేశంలో నీటిపారుదల కింద అత్యధిక భూమి శాతం ఉన్న రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) హరియాణా 4) ఆంధ్రప్రదేశ్

**5.** భారీ నీటిపారుదల పథకాలు అంటే..

1) 20,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల కల్పించేవి

2) 10,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల కల్పించేవి

3) 5,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల కల్పించేవి

4) 2,000 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికి నీటిపారుదల కల్పించేవి

**6.** దేశంలో అతిపెద్ద బహుళార్థసాధక పథకమేది?

1) నాగార్జున సాగర్ 2) భాక్రానంగల్ పథకం

3) హీరాకుడ్ పథకం 4) సర్దార్ సరోవర్ పథకం

**7.** భారత్ నుంచి జపాన్ దేశానికి ఎగుమతయ్యే ఖనిజ వనరులు ఏవి?

1) ఇనుప ధాతువు 2) మాంగనీసు 3) బాక్సైట్ 4) పైవన్నీ

**8.** కిందివాటిలో భారతదేశం - నేపాల్ దేశాల ఉమ్మడి ప్రాజెక్టు ఏది?

1) ఇదుక్కి ప్రాజెక్టు 2) గండక్ ప్రాజెక్టు 3) కోయనా ప్రాజెక్టు 4) రామ్‌గంగా ప్రాజెక్టు

**9.** 'బాగ్లీహార్ ప్రాజెక్టు' విషయంలో ఏయే దేశాల మధ్య వివాదం నెలకొంది?

1) భారతదేశం, పాకిస్థాన్ 2) భారతదేశం, చైనా

3) భారతదేశం, బంగ్లాదేశ్ 4) భారతదేశం, మయన్మార్

**10.** దేశంలో 2014-15 లో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత?

1) 264.8 మిలియన్ టన్నులు 2) 257.07 మిలియన్ టన్నులు

3) 274.3 మిలియన్ టన్నులు 4) 289.01 మిలియన్ టన్నులు

**11.** ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధారణంగా ఏ పంట కాలంలో అధికంగా ఉంటుంది?

1) ఖరీఫ్ 2) రబీ 3) జైద్ 4) అన్నీ

12. పంటల దిగుబడి సాధారణంగా ఏ పంట కాలంలో అధికంగా ఉంటుంది?
1) ఖరీఫ్ 2) జైద్ 3) రబీ 4) ఏదీకాదు

13. దేశంలో అత్యధిక ప్రాంతంలో సాగుచేసే ఆహార పంట ఏది?
1) వరి 2) గోధుమ 3) జొన్న 4) మొక్కజొన్న

14. దేశంలో వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) పశ్చిమ్ బంగ 3) పంజాబ్ 4) ఆంధ్రప్రదేశ్

15. 'హో కల్చర్' అని ఏ పంట సాగుని పిలుస్తారు?
1) గోధుమ సాగు 2) కూరగాయల సాగు 3) వరిసాగు 4) పండ్లతోటల సాగు

16. అసే, అమనే, బోరా అనేవి దేనికి సంబంధించినవి?
1) వరి వంగడాలు 2) మొక్కజొన్న వంగడాలు
3) గోధుమ వంగడాలు 4) పంట కాలాలు

17. కళ్యాణ్, సోనా, సోనాలికా, హీరా వేటికి సంబంధించినవి?
1) వరి వంగడాలు 2) గోధుమ వంగడాలు
3) పంట కాలాలు 4) చెరకు వంగడాలు

18. ప్రపంచంలో గోధుమ ఉత్పత్తిలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?
1) ఒకటి 2) రెండు 3) మూడు 4) నాలుగు

19. గోధుమ దిగుబడిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రమేది?
1) పంజాబ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) హరియాణా 4) బిహార్

20. జొన్న సాగు, ఉత్పత్తుల్లో ప్రముఖ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మధ్యప్రదేశ్ 2) కర్ణాటక 3) మహారాష్ట్ర 4) తెలంగాణ

21. సజ్జల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక 3) రాజస్థాన్ 4) ఆంధ్రప్రదేశ్

22. సమశీతోష్ణ మండలంలో గోధుమ పంటకి ప్రత్యామ్నాయంగా పండించే ఆహార పంట ఏది?
1) జొన్న 2) మొక్కజొన్న 3) సజ్జ 4) బార్లీ

23. కోళ్ల మేతకి అధికంగా వినియోగించే పంట ఏది?
1) జొన్న 2) మొక్కజొన్న 3) సజ్జ 4) బార్లీ

24. పప్పు ధాన్యాల్లో అత్యధికంగా సాగుచేసే పంట ఏది?
1) కందులు 2) మినుములు 3) పెసలు 4) శెనగలు

25. 'హరిత విప్లవం' వల్ల అత్యధికంగా లబ్ధిపొందిన పంట ఏది?
1) గోధుమ 2) వరి 3) పప్పుధాన్యాలు 4) నూనె గింజలు

26. 'చెరకు' ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) ఉత్తర్ ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్

27. పప్పు ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) తమిళనాడు 4) మధ్యప్రదేశ్

www.eenadupratibha.net

**28.** 'బంగారు పీచు' అని దేన్ని పిలుస్తారు?

1) పత్తి 2) జనుము 3) గోగు 4) పైవన్నీ

**29.** 'వర్జీనియా పొగాకు'కు ప్రసిద్ధి చెందిన రాష్ట్రం?

1) తెలంగాణ 2) తమిళనాడు 3) ఆంధ్రప్రదేశ్ 4) కర్ణాటక

**30.** రబ్బరు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) కర్ణాటక 2) తమిళనాడు 3) ఆంధ్రప్రదేశ్ 4) కేరళ

**31.** రాజస్థాన్‌లోని 'జావర్ గనులు' ఏ ఖనిజానికి ప్రసిద్ధి?

1) ఇనుము 2) బొగ్గు 3) వెండి 4) బంగారం

**32.** 'పోడు' వ్యవసాయాన్ని మధ్యప్రదేశ్‌లో ఏమని పిలుస్తారు?

1) బేవార్ 2) పెండ్ 3) బీరా 4) పైవన్నీ

**33.** కిందివాటిలో వేటి ఉత్పత్తిలో భారతదేశం ప్రథమ స్థానంలో ఉంది?

1) పాలు, మిరియాలు 2) పసుపు, మామిడి, జనుము

3) అల్లం, పప్పుధాన్యాలు 4) పైవన్నీ

**34.** 'బంగారు విప్లవం' దేనికి సంబంధించింది?

1) బంగారు ఉత్పత్తులను పెంచడం

2) ఆహారధాన్యాల ఉత్పత్తులను పెంచడం

3) కోడిగుడ్ల ఉత్పత్తులను పెంచడం

4) పండ్ల ఉత్పత్తులను పెంచడం

**35.** పొగాకు పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?

1) రాజమండ్రి 2) చెన్నై 3) నాగ్‌పూర్ 4) పుణె

**36.** దేశంలో ఉత్పత్తి అయ్యే ప్రధాన పట్టు రకాలు ఏవి?

1) ముగ, మల్బరీ 2) ఎరి, మల్బరీ 3) టస్సర్, ఎరి 4) పైవన్నీ

**37.** సముద్ర చేపల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) పశ్చిమ్ బంగ 2) తమిళనాడు 3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్

**38.** కిందివాటిలో 'పేదవాని ఆవుగా' దేన్ని పేర్కొంటారు?

1) గొర్రె 2) మేక 3) జింక 4) పైవన్నీ

**39.** కిందివాటిలో పాలు అధికంగా ఇచ్చే గేదె జాతులు ఏవి?

1) ముర్రా, నాగపురి 2) భద్వారి, జాఫ్రాబాది

3) నీలిరావి, మెహసానీ 4) పైవన్నీ

**40.** 'సెరికల్చర్' దేనికి సంబంధించింది?

1) తేనెటీగల పెంపకం 2) పట్టు పురుగుల పెంపకం

3) వానపాముల పెంపకం 4) కూరగాయల పెంపకం

**41.** 'రూఫ్ ఆఫ్ ఇండియా' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?

1) విదర్భ పీఠభూమి 2) కెనరా పీఠభూమి

3) ఛోటానాగ్‌పూర్ పీఠభూమి 4) మాల్వా పీఠభూమి

**42.** దేశంలో ధార్వార్ శిలల్లో దొరికే ఖనిజం ఏది?

1) బొగ్గు 2) ఇనుము 3) రాగి 4) మైకా

**43.** ఆసియాలోకెల్లా ప్రసిద్ధి చెందిన బైలదిల్లా ఇనుపధాతు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) ఝార్ఖండ్ 2) ఒడిశా 3) ఛత్తీస్‌గఢ్ 4) పశ్చిమ్ బంగ

**44.** తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో అధిక మొత్తంలో ఇనుపధాతు ఖనిజాన్ని కనుక్కున్నారు?

1) గోదావరిఖని ప్రాంతం 2) మిర్యాలగూడ ప్రాంతం

3) బయ్యారం ప్రాంతం 4) కామారెడ్డి ప్రాంతం

**45.** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా ఏ ఖనిజానికి ప్రసిద్ధి?

1) ఇనుము 2) మాంగనీసు 3) రాగి 4) వెండి

**46.** కర్ణాటక రాష్ట్రంలోని 'హుట్టీ గనులు' ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందాయి?

1) బంగారం 2) వెండి 3) సీసం 4) ఇనుము

**47.** 'బాక్సైట్' ముడి ఖనిజాన్ని శుద్ధి చేయగా వచ్చే ఖనిజం ఏది?

1) మాంగనీసు 2) అల్యూమినియం 3) మైకా 4) ఏదీకాదు

**48.** 'ఖేత్రి' గనులు ఏ ఖనిజానికి ప్రసిద్ధి?

1) బంగారం 2) సీసం 3) రాగి 4) వెండి

**జవాబులు**

**1-1; 2-3; 3-2; 4-1; 5-2; 6-2; 7-4; 8-2; 9-1; 10-2; 11-1; 12-3; 13-1; 14-2; 15-3; 16-4; 17-2; 18-2; 19-1; 20-3; 21-3; 22-4; 23-2; 24-4; 25-1; 26-2; 27-4; 28-2; 29-3; 30-4; 31-3; 32-4; 33-4; 34-4; 35-1; 36-4; 37-3; 38-2; 39-4; 40-2; 41-3; 42-2; 43-3; 44-3; 45-2; 46-1; 47-2; 48-3.**

రచయిత: ***ఎస్.వి. నారాయణ***

www.eenadupratibha.net